

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 11 మార్చి 2025 12 పేజీలు


# మురుగునీరుతో చెరువులు కలుషితం



- మానవ తప్పిదాలతో నేడు కలుషిత నీటి కేంద్రాలు..
- చెరువులు కాలుష్యకాసారాలుగా మారుతున్న వైనం..!
- చెరువులను పరిరక్షించాలంటున్న ప్రజలు..

**సూర్య గంభీరావుపేట**

ఒకప్పుడు ప్రజలు తాగేందుకు పంటలకు స్వచ్ఛమైన నీరు అందించిన చెరువులు నేడు మానవ తప్పిదాలతో కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయి. దాంతో చెరువులు



దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు, ఆలుమగల చెరువు చెత్త చికెన్ మటన్ వ్యర్థాలు, మురుగునీటితో కలుషితమవుతున్నాయి. చెరువులలోకి కలుషిత నీటిని ఇలాగే వదిలేస్తే భూగర్భ జలాలు కూడా కలుషితమవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువు నీరు కలుషితం కావడంతో దానిపై ఆధారపడిన మత్స్యకారులు రజకులు తమ వృత్తిని కొనసాగించలేని పరిస్థితి. గొర్రెలు మేకలు, పశువులు చెరువులోని నీటిని తాగి రోగాల బారిన పడే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. 2లో

## 11 వేల కోట్లతో యంగ్ ఇండియా

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

- బలహీనవర్గాల అభ్యర్థులకు ఎమ్మెల్సీ పదవులు
- బీసీ కులగణనతో అందరికీ న్యాయం
- బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**సూర్య వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లతో 55 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాన్ని తలపెట్టడం దేశ చరిత్రలోనే విప్లవాత్మక నిర్ణయమని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక (మిగతా 2లో)



# కరీంనగర్ పట్టణంలో దారుణ హత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం వన్ టౌన్ పరిధిలో గల పోచమ్మ వాడలో ఒక వ్యక్తి దారుణ హత్య గురైనాడు. సోమవారం మధ్యాహ్న సమయంలో పోలీసులకు సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న వన్ టౌన్ పోలీసులు వ్యక్తి ఎవరు అనేదానిపై విచారణ జరిపి బాలసాని రాము (41) గా గుర్తించారు. శనివారం రాత్రి సంతపురి సంతోష్ ఇంట్లో మద్యం సేవించినట్లు సంతోష్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన పోలీసులు సంతోష్ అనే వ్యక్తి రాముకు సంబంధించిన ద్విచక్ర వాహనాన్ని రాము నిర్వహిస్తున్నటు వంటి కర్రీ పాయింట్ ముందు పార్క్ చేసి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. మర్డర్ జరిగిన తీరుతనులు చూస్తే ఇంకో వ్యక్తి కూడా ఈ మర్డర్ లో ఉన్నాడా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన

# అంబర్ కిషోర్ ఝా



**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 21 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారి చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా పోలీస్ కమీషనరేట్ కు చేరుకొని సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ (మిగతా 2లో)

# మురుగునీరు చేరి కలుషితమవుతున్న చెరువులు....!

**- వెంకటాద్రి చెరువు నేపథ్యం...**

దాదాపు కాకతీయుల నాటి కాలంలో దాదాపు 700 సంవత్సరాల క్రితం శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయం నిర్మించారు. శ్రీరామచంద్రుని నిత్య కైంకర్యం కోసం అభిషేకాల కోసం మంచినీళ్ల కోసం వాడుకోవడానికి వీలుగా ఆ కాలంలో వెంకట్రావు అనే భక్తుడు తవ్వించిన చెరువే... కాలక్రమేనా వెంకటాద్రి చెరువుగా పిలవబడుతుంది. మండల కేంద్రంలో మంచినీటి కోసం ఎన్ని కరువు కాటకాలు వచ్చినా గాని ఈ వెంకటాద్రి చెరువు నీరు త్రాగడానికి ఉపయోగకరంగా ఉండేది. ఇప్పుడు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండల కేంద్రంలోని మురుగునీరు వెంకటాద్రి చెరువులోకి వెళ్లి పూర్తిగా కలుషితమవుతోంది. మురుగునీరు నేరుగా చెరువులు కి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**- ఆలుమగల చెరువులో వ్యర్థాల పడవేత..**

మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటికి నెలవు. ప్రస్తుతం చెరువులో చెత్త పారబోస్తున్నారు. గ్రామానికి కొద్ది దూరంలో ఉన్న ఈ చెరువులో కొందరు నిత్యం చెత్త వేస్తున్నారు. చెత్త శుభకార్యాల ఇస్తరాకులు చికెన్ మటన్ వ్యర్థాలు పారబోస్తున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. చెరువును కాపాడి వానాకాలంలో చేరే నీటిని సంరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- పూర్వ వైభవం తీసుకురావాలి...**



అలమగల చెరువులో వ్యర్థాలు ,వెంకటాద్రి చెరువులోకి మురుగు నీరు వెళ్లి చెరువు పూర్తిగా కలుషితమవుతోంది. ఇండ్ల నుంచి వెలువడే కలుషిత మురుగు నీరు చెరువులో చేరకుండా చర్యలు తీసుకోవాలి.చెరువుల్లోకి కలుషిత నీటిని ఇలాగే వదిలితే భూగర్భ జలాలు కూడా కలుషిత మవుతాయి. చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలి. చెరువులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

- రాచర్ల పార్థసారథి శర్మ గంభీరావుపేట

**చెరువులను కాపాడాలి..**



వెంకటాద్రి , ఆలుమగల చెరువులు పూర్తిగా కలుషితమవుతున్నాయి.చెత్త చెదారం ఇండ్ల నుండి వెలువడే కలుషిత నీరు చెరువులో చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో మరింత నష్టం జరుగుతుంది.

- చేపూరి ప్రభాకర్ గంభీరావుపేట

# నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా

(మొదటి పేజి తరువాయి)

కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా నూతన సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయ డానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, సామాన్య ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని, ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతాం అని అన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ, చట్ట పరిధిలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని, ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో ఉన్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువవచ్చునని స్పష్టం చేశారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎఎస్పీగా, 2012 లో వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీ గాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేస్తుండగా ప్రభుత్వం రామగుండం కు బదిలీ చేసింది.

# మిషన్ భగీరథ పై అసెంబ్లీలో చర్చకు తెస్తా

**- వేసవిలో మంచినీటి ఎద్దడి నివారించాలి - మానకొండూర్ ఎమ్మెల్యే : డా. సత్యనారాయణ**



**సూర్య - మానకొండూర్ :** వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ పై అసెంబ్లీలో చర్చకు తీసుకొస్తానని మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మానకొండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.గత ప్రభుత్వం మిషన్ భగీరథలో నాణ్యతలేని పైపులు వేయడంతో చాలాచోట్ల పైపులు లీకులై నీరు వృధాగా పోతుంది అన్నారు. అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీరు సప్లై లేదన్నారు. అందువల్లే అధికారులను మండలానికి తీసుకొచ్చి ఫీల్డ్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ నీటిని గ్రామాలకు అందివ్వడం కోసం ప్రతిభా అనే సంస్థకు డబ్బులు చెల్లిస్తున్నామని గ్రామాలకు నీరు అందివ్వక పోయినప్పటికీ గ్రామ కార్యదర్శులు, సిబ్బంది వద్ద సంతకాలు తీసుకొని పోతున్నారని ఇది గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుతుందని ఈ డబ్బు ఎవరి జేబులోకి వెళుతుందని దీనిపై అసెంబ్లీలో ప్రస్తావించడం జరుగుతుందన్నారు.ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.మానకొండూర్ లో మిషన్ భగీరథ పైపులైన్ పనులు, శుద్ధి కేంద్రాల నిర్వహణ, నీటి సరఫరా సమస్యలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.మంచి నీటి బావికి నీరు కలుషితం కాకుండా సిమెంట్ గోడ నిర్మిస్తామని వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.రాజీవ్ నగర్ లో మంచినీటి సమస్య నివారణకి మినీ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ కె రాములు,కార్యనిర్వక ఇంజనీర్ రామ్ కుమార్,ఈ. ఈ ఇంట్రా అంజన్ రావు, గ్రిడ్ డిప్యూటీ ప్రసాద్ కుమార్, ఇంట్రా డిప్యూటీ శ్రీనివాస్ , నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, కనకం అశోక్, బోల్ల మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్స్‌కు యువకుని బలి



**- డబ్బులు పోయాయని మనస్థాపం చెంది ఆత్మహత్య**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామమునకు చెందిన సిరికొండ నిఖిల్ రావు (22) అను వ్యక్తి ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకొని మనస్థాపం చెంది సోమవారం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు హైదరాబాదులో అగ్రికల్చర్ బీఎస్సీ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. మృతుని తండ్రి ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎల్ఎండి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 11 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

(మొదటి పేజి తరువాయి)

పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో గల గౌడ అన్నదాన సత్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకమని, బీసీ కులగణన చేసిన తర్వాత ఇలాంటి నిర్ణయం తీసుకోవ డం సంతోషంగా ఉందన్నారు. ఐదు స్థానాల్లో పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను ఎంపిక చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికతో కాంగ్రెస్ సబ్బండ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందనే విషయం మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ అంశాల్లో ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ నిత్యాన్నదాన సత్రం నిర్వాహకులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి శంఖు చక్రం, ముంజేతుల ఆభరణాలు బహుకరణ



**సూర్య ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన ఉగ్ర నరసింహ స్వామి వారికి భక్తులు మూడు లక్షల విలువైన శంఖు చక్రం, ముంజేతుల ఆభరణాలు బహుకరించారు. శ్రీ ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంకు ధర్మపురి వాస్తవ్యులు మాజీ దేవస్థాన చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి దంపతులు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ దంపతులు, హైదరాబాద్ కి చెందిన వెన్నం రాజేశ్వర్ రెడ్డి దంపతులు కలిసి మూడు లక్షల విలువైన మూడు కిలోల వెండి ఆభరణాలను ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ కు అందజేశారు. అర్చకులు నంబి శ్రీనివాస్, నేరెళ్ళ వంశీలు వారిని ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

**- ప్రజావాణి ఫిర్యాదులు :50 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవోలు మధు సూధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన సిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు అధికారులు చర్చించారు.

# బీసీ సాధికారిత బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

## - పోలాస నరేందర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణం లోని శాంతినగర్ లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ,మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశానికి ముందుగా సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు. నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు కమిటీ సభ్యులు పారదర్శకంగా పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదికపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని, ముఖ్యంగా



బీసీలు రాజకీయ,ఆర్థిక,సామాజిక, విద్యా,ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్ట బద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్,గుజ్జె శివరామ్‌లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు, విద్యలో పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు, ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ,ఆడెపు చంద్రకళ,మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్,బీసీ నేత కందుకూరి రామ గౌడ్,నూతనంగా ఎన్నికైన పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు గుజ్జెశివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి,యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణు గోపాల్,వెల్దండి సాయి కృష్ణ, మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య,కొత్వాల్ ప్రమీల,ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిన తర్వాతే

# అన్ని ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి

**- ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలులోకి తీసుకురావాలి - తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**సూర్య గంభీరావుపేట**

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిన తర్వాతనే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలని,ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేకుండానే ఉద్యోగ నియామకాలు చేయవద్దని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్ర లోని అంబేద్కర్ విగ్రహం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు డప్పు చప్పులతో ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ భూపతికు వినతి పత్రం





అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య అని, దీని ద్వారా మాదిగలు, ఉప కులాలకు అలాగే ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలకు సిద్ధపడడం చేపట్టడం దారుణం అని, ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేశ్ వర్మ, ఉపాధ్యక్షుడు జోగు జగన్, పరశురాం,పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి తిరుపతి, తిరిగి ప్రవీణ్, గొల్లపల్లి స్వామి, కళ్యాణ్, ప్రశాంత్, సంజీవ్‌లతో పాటు పలువురు మాదిగ సోదరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను అమలుపరచాల్సిందే..

## - ఖానాపురం లక్ష్మణ్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎస్సీ వర్గీకరణ పూర్తయిన తర్వాతే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డప్పు చప్పులతో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు టెంట్ వేసుకొని డప్పుల దరువు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు గ్రూప్ 1,2,3 తోపాటు అన్ని రకాల ఫలితాలు



నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ,జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, జిల్లా కో కన్వీనర్స్ సావనపెల్లి రాకేష్ మాదిగ, నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ,దండోరా కళామండలి జిల్లా ఉపాధ్యక్షుడు పసుల దుర్గయ్య మాదిగ, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు సావనపెల్లి బాలయ్య మాదిగ, కోనరావుపేట మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ, సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు బడుగు లింగయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి కత్తరపాక సంతోష్ మాదిగ, తంగళ్లపల్లి మండల గౌరవ అధ్యక్షుడు మల్యాల లక్ష్మణ్ మాదిగ, నాయకులు చదల రాకేష్ మాదిగ, మేకల బాబు మాదిగ, కొమ్ము ప్రశాంత్ మాదిగ, కుర్మ రాజు మాదిగ, మానువాడ ధనుష్ మాదిగ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



వేములవాడలో శ్రీ రాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్.

## లారీ ఆటో ఢీ

**- ఆటో డ్రైవర్‌కు గాయాలు**

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గూడెం ప్రధాన రహదారిలో లారీ ఆటోను ఢీ కొట్టగా ఆటో మొదటి భాగం నుజ్జుగా కావడంతో డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఆటో డ్రైవర్ మంగలి ఎల్లంను ముస్తాబాద్ ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా ఆటో డ్రైవర్ చికిత్స పొందుతున్నడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని లారీని ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## పంటను కాపాడుకోవడానికి ట్యాంకర్తో పొలానికి నీరు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో భూగర్భ జలాలు రోజు రోజుకూ పడిపోవడంతో వరి పంట ఎండిపోకుండా కాపాడుకోవడానికి సోమవారం బైరి కిషన్ ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పోస్తున్నాడు. కిషన్ రెండు ఎకరాల్లో వరిపంట వేశాడు. రెండు బోర్లు ఉండగా ఒక బోరు ఎండిపోయింది. మరో బోరు నుంచి ధారగా నీరు వస్తోంది. భూగర్భ జలాలు అడుగంటడంతో రెండు ఎకరాలు వదిలిపెట్టి మరో రెండు ఎకరాలకు ట్యాంకర్ ద్వారా నీరు పెట్టి పంటను కాపాడుకుంటున్నాడు.

## మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని మల్లికా ర్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయ పురాతన ఆలయాన్ని తొలగించి దాతల సహకారంతో మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలు కల తిరుపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, బొల్లి కుమార్, బొల్లి దేవేంధర్, శీలం మీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గీతే మహేష్ బాబా సాహెబ్‌ను సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌ను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంతి కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిసి పూల బొకే, మెమొంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా,పోలీస్ సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపి ద్దామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ మహేష్ బాబా సాహెబ్ పిలుపు నిచ్చారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 11 మార్చి 2025



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య మెట్‌పల్లి**

పసుపు బోర్డు పేరుతో కేంద్ర ప్రభుత్వం, 15 వేలు మద్దతు ధర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతులను మోసం చేస్తున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించారు. రైతులతో మాట్లాడి పసుపు ధర అమ్మకాల గురించి తెలుసుకున్నారు. మంగళవారం పసుపుకు గిట్టు బాటు ధర కల్పిం చాలని రైతులు చేస్తున్న ధర్నాకు రైతులు స్వచ్ఛందంగా హాజరు కావాలని కోరారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల తర్వాత రైతులు కోటీశ్వరులు అవుతారని ప్రసంగాలు చేసిన నాయకులు పసుపుకు మద్దతు ధర కల్పించ కుండా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పసుపు బోర్డుకు బ్రాండ్ అంబాసి డర్ అని బెంజ్ కారను అని చెప్పుకున్న నాయకున్ని ఇప్పుడు రైతులు ప్రశ్నించాలన్నారు. అబద్ధాలు చెబుతూ పదవులు అనుభవిస్తున్న నాయకులను రైతులు నిలదీయాల్సిన సమయం ఆసన్నమైనదని నేడు జరిగే ధర్నాలో పార్టీలకు అతీతంగా రైతులు హాజరై విజయవంతం చేయా లని రైతుల పక్షాన పోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, పార్టీ నాయకులు రైతులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలి

**- కలెక్టర్‌కు భారత్ సురక్ష సమితి నాయకుల వినతి**

**సూర్య జగిత్యాల**

నూక పెల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు భారత్ సురక్ష సమితి నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా వాణిలో వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద, బడుగు బలహీన వర్గాల కోసం నూకపెల్లి వద్ద ఏర్పాటుచేసిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 3500 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీలు లేకపో



వడంతో లబ్ధిదారులు నివాసం ఉండక నిరుప యోగంగా మారుతున్నాయి. కొంతమంది నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో నివాసం ఉంటున్నప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి వసతి లేకపో వడంతో డబ్బులు చెల్లించి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి నివాసయోగ్యంగా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా గతం లో లబ్ధిదారులకు కేటాయించని మిగిలిన 800 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన నిరు పేదలకు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, నరెందుల శ్రీనివాస్,సింగం గంగాధర్, వేముల పోచామల్లు, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, గడసు భూమన్న పాల్గొన్నారు.

# సంస్కృతి పరిరక్షకులు బేడ బుడగజంగాలు

**- సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**

**సూర్య జగిత్యాల**

హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడే జాతి బేడ బుడగ జంగాలది అని, సంస్కృతి పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. జగిత్యాల సామాజిక సమసత వేదిక ఆధ్వర్యంలో సోమవారం బేడ బుడగ జంగాల కాలనీలో గాయత్రి మహా యజ్ఞాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాలకు చెందిన కుటుంబాలు పెద్ద ఎత్తున యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన





కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ బేడ బుడగజంగాలు శివ భక్తులని, శివ తత్వాన్ని, రామాయణ, భారత కథలను బుర్రకథ రూపంలో గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయ డంలో బుడగ జంగాల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. బుడగ జంగాలలోని పేదరికాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని శక్తులు ప్రలోభాలకు గురిచేసి మతమార్పిడులకు పాల్పడుతున్నాయని, దీంతో వారి అస్తిత్వాన్ని కోల్పోయి సంస్కృతికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి గొప్పదైన హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తమ కాలనీలో ఇంత పెద్ద ఎత్తున గాయత్రి యజ్ఞాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని పాల్గొనే విధంగా చేయడం ఎంతో సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కాలనీవాసులు కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వానరాసి మల్లవ్వ తిరుమలయ్య, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, కనికరం లచ్చన్న, సంపూర్ణాచారి, భూమారెడ్డి, బొందుకూరి శ్రీని వాస్, సూర్యనారాయణ, పురుషోత్తం, శ్రీనివాస్ గాయత్రి పరివార్ నిర్వాహకులు రామ్ రెడ్డి, వంగల భాస్కరాచారి, నాగభూషణం, వి హెచ్ పి నాయకులు పద్మాకర్, రాములు, అరుణ్, సంతోష్ వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి రక్షించాలి

**- కలెక్టర్‌కు కొండాపూర్ ప్రజల వినతి**

**సూర్య జగిత్యాల**



అన్ని రకాల పంటలను నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న కోతుల బెడద నుండి రక్షించాలంటూ రైతులు, ప్రజలు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు మొర పెట్టుకున్నారు.జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కోతుల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో అరుతడి పంటలు,కూరగాయలు, పప్పుదినుషు పంటలు వేస్తే కోతులు తినడమే కాకుండా పంటలను నాశనం చేస్తున్నాయని వాపోయారు.చివరికి వరి పంట వేసిన పొట్ట దశలో ఉన్న వరిని కోతులు తింటూ రైతులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని పేర్కొ న్నారు. ఇళ్లల్లో చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయని, తిను బండారాలను ఎత్తుకు పోతున్నాయని, అలాగే వంట చేస్తున్న మహిళలను గాయపరుస్తున్నాయని వారు కలెక్టర్‌కు వివరించారు. కోతుల బాధ నుండి ప్రజలను కాపాడాలని కోరారు.జగిత్యాల జిల్లాలోని ప్రజలు, రైతులు స్పందించి కోతుల నిర్మూలనకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువద్దామని కొండాపూర్ గ్రామస్థులు కోరారు.

## సి.ఆర్.ఆర్ గ్రాంట్ నిధులను ఎస్సీ నాయకులకు ఇవ్వాలి

**- కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆంజనేయులు**

**సూర్య రాయికల్**

రాయికల్ మండలంలోని పలుగ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద మంజూరు అయిన సి ఆర్ ఆర్ నిధుల పనులను ఎస్ సి సామాజిక వర్గ కార్యకర్తలకు ఇవ్వాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులతో ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న ఎస్ సి సామాజిక వర్గ కార్యకర్తలకు ఈ గ్రాంట్ నిధులు ఇవ్వడం ద్వారా ఎస్సి కాలనీలలో స్థానికంగా నివాసం వుండే ఎస్ సి కార్యకర్తలే పని చేసినట్లు ఉంటుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వం గుర్తించి ఇట్టి అభివృద్ధి పనులు చేయడానికి సంబంధిత సామాజిక కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నాయకులు బాపురపు నర్సయ్య, తలారీ రాజేష్,మారంపెల్లి గంగాధర్, తిరుపతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాస్తారోకో తో భారీ స్థాయిలో వాహనాల స్థంభన

**- విద్యార్థులు రోగులు అవస్థలు - పోలీసు పనితీరుపై ప్రజల విమర్శలు**

**సూర్య ఎండపల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమ వారం తాసిల్దార్ కార్యాలయం ముందు కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై నిర్వహించిన రాస్తారోకోలో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు భావిస్తారని నిలిచిపోవడంతో పరీక్షలు రాసే విద్యార్థులు కరీంనగర్ ఆసు పత్రికి వెళ్లే, హృద్రోగ, గర్భిణీలు విద్యార్థులు అవస్థలు పడ్డారు సమయానికి పోలీసులు స్పందించకపోవడంతో రోడ్డుపై భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయి రవాణా స్తంభించింది. ఒకవైపు విద్యార్థుల పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాస్తారోకో చేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారీ స్థాయిలో వాహనాలు నిలచి పోయినా పోలీసు సకాలంలో స్పందించక పోవడం పోలీసుల పనితీరుకు నిదర్శనమని ప్రజల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇంటిపై చర్యలకు వినతి

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని ఐదవ వార్డు ఆరపేట్‌లో టి ఎస్ బి పాస్ నిబంధనలకు విరు ద్ధంగా నిర్మించిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అబ్దుల్ కరీం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ గురిజల మురళి అనే వ్యక్తి తన ఇంటిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం చేశాడని ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు కరీం తెలిపారు.

## పర్యావరణ హిత రంగుల తయారీ

**సూర్య జగిత్యాల**




జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పర్యావరణహిత హోలీ రంగుల తయారీ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని లు మోదుగ పువ్వు (బ్యూటీ ఆ మోనో స్పర్మ) పువ్వులను సేకరించి వాటి నుండి రంగును తయారు చేశారు. ఈ మొక్కలో ఆంథోసైనిండ్స్, కరోటిన్లు ఉండడం వలన అది ఆరెంజ్ కలర్ ఇస్తుందని తెలిపారు. హోలీ సంద ర్భంగా వాడే కృత్రిమ రంగుల వలన చర్మ సంబంధ వ్యాధులు, కళ్ళు మండడం మొదలైన సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ పర్యావరణ హితమైన రంగు వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అందరూ కూడా ఇలాంటి రంగులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ టి ప్రమోద్ కుమార్, వృక్షశాస్త్ర అధిపతి జి చంద్రయ్య, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డి సుజాత, అధ్యాపకులు శ్రీలత, నీరజ, వాసవి, వరప్రసాద్, నరేష్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - 15 నెలల్లోనే ప్రజల ముంగిట్లో సంక్షేమ పథకాలు - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్రంలోని పేదల కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా పదిహేను నెలల్లోనే ప్రజల ముంగిట్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. సోమ వారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి గ్రామంలో మొదటి విడతలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఈ సంవత్సరం మంజూరు చేయడం జరిగిందని, నాలుగేళ్ల కాలంలో 14 వేల ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. మండలంలోని అంకంపల్లెను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని గ్రామానికి రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అందులో



గ్రామంగా అంకం పల్లెకు 119 ఇండ్లు మంజూరయ్యాయని, దీంతోపాటు మరో 15 రోజులలో నియోజకవర్గంలోని 126 గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కానీ, ఒక్క రేషన్ కార్డు గాని ఇవ్వలేదన్నారు. ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం 10 స్కీములు అమలు చేస్తుందని ప్రతిపక్షాలు, ఓర్వలేని వారు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నార న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 21 వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని, ఈ నియోజకవర్గంలో 74% మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అసెంబ్లీ ప్రతిపక్షాలు సవాల్ విసిరితే ఏ ఒక్కరు కూడా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సవాల్ స్వీకరించలేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఈ నియోజక వర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో క్వింటాలకు 20 కిలోల కటింగ్ పెట్టి రైతులను నిలువున ముంచారన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గింజ కటింగ్ లేకుండా రైతులకు నియోజక వర్గంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కాంటాలు వేయించి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. రైతులకు సన్న వడ్లకు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశంలో అధికారంలో ఉండగా రైతులకు ఎంతో మేలు చేసిందని, బిజెపి ప్రభుత్వం వచ్చిన రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని, రైతుల సమస్యల గురించి ఢిల్లీలో అడుగుపెడితే ఈ బిజెపి ప్రభుత్వం ఇనుప కంచెలు వేసి అడ్డుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు తో పాటు పలువురి నాయకులను గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పూర్ణచందర్ రావు, ఏవో నాగార్జున, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, నాయకులు తులా మనో హర్ రావు, ఎండి సంజు, ఎండి ఖలీముద్దీన్, పొన్నమనేని దేవేందర్ రావు, ఆకుల చిరంజీవి, ఎండి మునీర్, శిలారపు మల్లయ్య, కంచెన సంజీవ్,మాదాసి సతీష్, సబ్బని రాజ్యమల్లు, ఏనగంటి రవి, రావి సదానం దం,అటికం శంక రయ్య, కొత్తూరు మొండయ్య, అరెల్లి రమేష్, మొగిలి సదానందం, సోన్నాయి టెంకము శివ రామకృష్ణ,గాజుల మోహన్, నాగుల నారాయణ ఉన్నారు.





# రాజీ పడకుండా అభివృద్ధికి దోహదపడుతున్న...

## - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్

**సూర్య పాలకుర్తి**

రామగుండం శాసన సభ్యునిగా గెలిచినప్పటి నుండి ఎక్కడ కూడా రాజీ పడకుండా నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నానని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం ఆయన పాలకుర్తి మండలం లోని రామారావు పల్లెలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచినప్పటి నుండి పాలకుర్తి అభివృద్ధి కొరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అన్ని గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఇతర మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు.



ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. రైతులకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలిచిందని ఆయన అన్నారు. మీరు గర్వపడే విధంగా పనిచేయడం జరుగుతుందని వివరించారు. ఇంత చేస్తున్న బురద చల్లే వాళ్ళు చల్లుతూనే ఉన్నారని వారందరికీ తగిన సమాధానం మీరు చెప్పాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులను ప్రజలను కోరారు. సాగునీటి కొరకు తాను పాదయాత్ర చేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ త్వరలోనే మండలానికి మూడు పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీరు అందించే ప్రయత్నాలను చేస్తున్నామని వారం రోజుల్లో అధికారికంగా సాగునీరు విడుదల వుతుందని అన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు గత పది సంవత్సరాల నుండి కూడా కొంతమందికి అందలేదని ఇది తన దృష్టికి వచ్చిందని ఆయన వివరించారు తమ ప్రభుత్వం అందరికీ సకాలంలో ఇస్తుందని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఇది తనకు ఐదవసారని ఆయన గుర్తు చేసుకున్నారు. తాను మరింత ముందుకు వెళ్లడానికి మీ అందరి ఆశీర్వాదం అవసరమని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన 40 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం అధికారులతో పాటు తాసిల్దార్ కార్యాలయం అధికారులు పలు గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా 2డీ ఎకో సేవలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని రకాల పేషెంట్లకు ఉచితంగా 2డీ ఎకో పరీక్షలు చేయనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్య చికిత్సల కోసం డిప్ కార్డ్ క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ ను రిక్రూట్ చేసినట్లు తెలిపారు.గర్భిణీ స్త్రీలకు, ఆర్థో పేషెంట్లకు, జనరల్ సర్జరీ పేషెంట్లకు, ఏ ఇతర పేషంట్లకైనా ఇక నుంచి 2 డీ ఎకో సేవలు నిర్వహించబడతాయని, 2 డీ ఎకో వల్ల ఆపరేషన్ చేసినప్పుడు పేషంట్లకు సేఫ్టీ ప్రమాణాలు పెరుగుతాయని, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం డాక్టర్ ప్రియాంక జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారితో కలిసి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- డిపివో వీర బుచ్చయ్య**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిపివో వీర బుచ్చయ్య అన్నారు. మండలంలోని పెద్ద కల్వల గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, వైరల్ జ్వరాల నివారణ తదితర అంశాలపై డి పి వో చర్చించారు. అవసరమైన చోట వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ,ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని, తడి పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు. గ్రామంలో వనమహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ ఫయాజ్ అలీ, కార్యదర్శి నిశాంత్ తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షల కోసం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరేట్ సి. విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి తెలిపారు. పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల కోసం హాజరయ్యే సుమారు 7000 మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉద యం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరిగే పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. ప్రతిపక్ష కేంద్రం వద్ద పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు విద్యనందించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే

**సూర్య, సెంటినరీ కాలనీ**

పేదలకు విద్యనందించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ అన్నారు. కమాన్పూర్ బస్టాండ్ ఆవరణలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు తోట రాజ్ కుమార్ ఆమె



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బిజెపి జిల్లా నాయకులు మచ్చ గిరి రాము, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ కమాన్పూర్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మిమల్లు, మాజీ సర్పంచ్ కమ్మగొని మల్లన్న, మాజీ ఉప సర్పంచ్ సాయి కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబటి కనకయ్య , దాసరి రామస్వామి, దాసరి రామచంద్రం, మరియు నీలం శ్రీనివాస్, పొన్నం నవీన్, సదయ్య, శ్రీను, మట్ట రాజయ్య, అనిల్ పాల్గొన్నారు.

# అపోహాలు వద్దు.. అందరికీ సంక్షేమ పథకాలు

## -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సంక్షేమ పథకాల అమలులో అపోహాలు వద్దని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. మండలంలోని నిమ్మనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని 150 ఇళ్ల మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక చేసామన్నారు. గ్రామానికి రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలు అందివ్వడం జరిగిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఏ ఒక్క నిరుపేదకు కుటుంబానికి ఇల్లు కానీ, రేషన్ కార్డు గాని ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు, ఓర్వలేని వారు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప , మాజి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఆంజనేయ రావు, ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో అలివేణి, ఎంపీ ఓ ఫయాజ్ అలీ పంచాయతీ కార్యదర్శులు శరత్ బాబు సంతోష్ రెడ్డి, రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ కుమార్, సంపత్ రావు, శ్రీనివాస్, అరకుటి సంతోష్ , ఉప్పు సాగర్ పటేల్ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# చరిత్రకారులను మరుగునపెట్టే చరిత్ర ఇంకా కొనసాగుతోంది

**- చదువుకు కారణమైనోళ్ల గురించి తెలియకపోవడం దురదృష్టకరమే. - సావిత్రీబాయి పూలే మహిళాలోకానికే ఆదర్శనమని చాటాలే.**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.**

**సూర్య మంథని**



అట్టడుగువర్గాల కోసం త్యాగాలు చేసిన చరిత్రకారులను మరుగునపెట్టే చరిత్ర ఇంకా దేశంలో కొనసాగుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. చదువులతల్లి సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మహిళల కు అక్షరజ్ఞానం నేర్పిన సావిత్రీబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని, అయితే ఆమె గురించి సమాజానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు అణగారిన వర్గాలతో పాటు బ్రాహ్మణమహిళలను చదువుకు దూరంగా ఉంచిన సందర్బంలో మహాత్మాజ్యోతి రావుపూలే తన సతీమణి సావిత్రీబాయికి చదువు నేర్పించి మహిళలకు అక్షరాలు నేర్పించేలా ప్రోత్సాహం అందించారన్నారు. ఆనాడే మహిళల కోసం పాఠశాలను స్థాపించిన సావిత్రీబాయి పూలే చరిత్ర గురించి చెప్పాల్సిన బాధ్యత బీసీ, ఎస్సీ సమాజంపై ఉందన్నారు. ఆడవాళ్లు చదువుకోలేని సమయంలో వారికి అక్షరాలు నేర్పించారని, ఆనాడు ఆమె నేర్పించిన అక్షరజ్ఞానంతోనే ఈనాడు ఎంతో మంది ప్రయోజకలు అయ్యారని ఆయన గుర్తు చేశారు. చదువు రావడానికి, చదువుకోవడానికి కారణమైన సావిత్రీబాయి పూలే గురించి తెలియకపోవడం దురదృష్ణక రమని, సావిత్రీబాయి చరిత్ర గురించి ప్రతి ఒక్కరు భుజాన వేసుకుని గర్వంగా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మంథని నియోజక వర్గంలో అనేక మంది మహనీయుల చరిత్ర తెలిసేలా విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని, త్వరలోనే పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంథనిలో సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్,ఆరేపల్లి కుమార్, ఎక్కేటి అనంతరెడ్డి, కాయిత సమ్మయ్య, మంథని లక్ష్మణ్, దేవల్ల విజయ్ కుమార్, గొబ్బూరు వంశీ, ఖలీల్ ఖాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబా లను బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ భోగ శ్రావణి పరామర్శించారు. గ్రామానికి చెందిన గొల్లపెల్లి రాజన్న,అనుపురం ఆనంద్ గౌడ్,ఎనుగంటి స్వామి,ముత్తినేని దేవరెడ్డి,మారంపల్లి బాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను స్వగృహంలో కలిసి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరివెంట నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, నాయకులు కొల శంకర్,కంటే భూమేష్, నరేందర్, నాగరాజు,రవి కిరణ్,ఎర్ర రెడ్డి,గంగారెడ్డి, శ్రీనివాస్, కనికరం రాజేష్,డిష్ రెడ్డి, గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు వున్నారు.

# జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయాడు. కాగా సోమవారం పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను పరామర్శించి రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ జిల్లా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి లు అందజేశారు.

# ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చైతన్యమూర్తి సావిత్రి భాయి

**:-జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్పర్సన్ వసంత**



**సూర్య,రాయికల్**

ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చైతన్యమూర్తి సావిత్రి భాయి పూలే అనిజిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ అన్నారు.సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్త్రీల విద్యాభివృద్ధి,హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిని అని ఆమె అన్నారు. కెసిఆర్ సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా గురుకుల పాఠశాలను స్థాపించి,విద్యావ్యవస్థను పటిష్టం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆమె విమర్శించారు. సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల కోసం అభివృద్ధి కోసం కవిత కృషి చేస్తున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మండల,పట్టణ కో- ఆర్డీనేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుగందుల ఉదయశ్రీ,,గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కదర్ల చంద్రశేఖర్,నాయకులు రుక్కు, రఘునాథ్,సోమన్న,భూక్య లక్ష్మీ ,గంగు,గంగాధర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల త్రాగు నీటి కోసం శుద్ధ జల కేంద్రం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో వి.యం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రంను మండల విద్యాశాఖా ధికారి శ్రీపతి రాఘవులు, వియంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పిఆర్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళఅమరనాథ్ రెడ్డి లు ప్లాంట్ ను సోమవారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఎట్టి శు ద్ధతల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాటుచేసిన సంస్థ సభ్యులను మండల విద్యాధికారి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్.యు.పి.పి.టి.జి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్ గౌడ్,కన్నెవేని మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకు మహేశ్వర శర్మ,గాజెంగి రాజేశం,ముక్కెర శేఖర్,హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి,జియావుద్దీన్,ముజాహిద్, స్వర్ణలత,శ్రీలత,నాగలక్ష్మి,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రికి నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డు

**సూర్య జగిత్యాల**



భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఎన్జీవోస్ నెట్ వర్క్ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్టసేవలందించిన మహిళామణులకు అందజేసే నేషనల్ లెజెండరీ ఎక్సలెన్స్ అవార్డును జగిత్యాల కు చెందిన ప్రముఖ కవయిత్రి,రచయిత్రి అయిత అనిత హైదరాబాదులో సంస్థ చైర్మన్ డా.బిక్కికృష్ణ, సినీనిర్మాత కంఠంనేని రవిశంకర్ ,ఎన్జీవోస్ నెట్వర్క్ నేషనల్ డైరెక్టర్ రావి దేవికాచౌదరి లచే స్వీకరించారు. ఈ మధ్యనే వీరు జగిత్యాల సిటీకేబుల్ వారిచే మహిళాశక్తిమాన్ అవార్డును కూడా పొందారు. అనితను సాహితీ వేత్తలు,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి , ములస్తం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# పారమితలో ఘనంగా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్, అవార్డుల ప్రదానోత్సవం

## - హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయ ఉప కులపతి యు. ఉమేష్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస ప్రదర్శన ఇంటర్ పి.బి.ఎల్ ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి యు.ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 275 మంది విద్యార్థులు పాల్గొన్న 55 ఉత్తమ ఇన్నోవేటివ్ గ్రూప్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. పరిశోధన, సామాజిక శాస్త్రాల అనుసంధానం, సేకరణ వంటి వివిధ విభాగాల్లో ఈ ప్రాజెక్టులు విద్యార్థుల నైపుణ్యాలను, జ్ఞానాన్ని, ప్రతిభను చాటి చెప్పాయి. ఈ 55 ప్రాజెక్టులు ఈ నెల ప్రారంభంలో జరిగిన ఇంట్రా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ స్కూల్ ఎగ్జిబిషన్ నుండి ఎంపిక చేయబడ్డాయి.ఇందులో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తెలంగాణ, మహారాష్ట్రలోని ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన నిపుణుల బృందం ఈ ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది. ప్రతి తరగతి నుండి మొదటి మూడు ప్రాజెక్టులను వారి సృజనాత్మక విధానం, అత్యుత్తమ పనితీరు, మరియు వినూత్న పరిష్కారాల ఆధారంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఉమేష్ కుమార్ విజేతలకు అవార్డులు, సర్టిఫికేట్లు అందజేశారు. విద్యార్థుల సృజనాత్మకతను, కృషిని ఆయన ప్రశంసించారు. "ఈ యువ మనసులు సమర్పించిన వినూత్న ఆలోచనలు మరియు పరిష్కారాలు నన్ను ఆకట్టుకున్నాయి" అని డాక్టర్ ఉమేష్ కుమార్ అన్నారు. "ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ద్వారా పారమిత పాఠశాల తన విద్యార్థులకు పరిశోధన ఆధారిత విద్యను అందిస్తోంది, ఇది ప్రస్తుత సామాజిక సవాళ్లకు వినూత్న మైన పరిష్కారాలను కనుగొనడానికి వారిని సిద్ధం చేస్తుంది." ఈ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన ద్వారా గత 9 సంవత్సరాలుగా దాదాపు 30 వేలకు పైగా విద్యార్థులు మరియు 500 కు పైగా ఉపాధ్యాయులు ప్రయోజనం పొందారని పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం, సహకారం వంటి ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, టి.యస్.వి.రమణ, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రశాంత్, కవితాప్రసాద్, గోపీకృష్ణ, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జోన్ రీజనల్ మేనేజర్లతో జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్షా సమావేశము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జోన్ పరిధిలోని అన్ని రీజయన్లకు సంబంధించిన రీజనల్ మేనేజర్లు డిప్యూటీ రీజనల్ మేనేజర్స్ (ఆపరేషన్స్ అండ్ మెకానికల్), పరిధిలోని అకౌంట్స్ ఆఫీసర్లు, డిపో మేనేజర్లు కరీంనగర్-2, వరంగల్-2 మరియు నిజామాబాద్-2,జేబీఎం సంస్థకు చెందిన ఆపరేషన్స్, మేంటేనెన్స్ అధికారులతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశములో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ మరియు ఇటీవల కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లో ప్రవేశపెట్టిన ఎలక్ట్రికల్ పనితీరును సమీక్షించారు. వీటితో పాటు జోన్లోని అన్ని రీజయన్ల పనితీరును సమీక్షించారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమములో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్,రీజనల్ మేనేజర్లు సోలమన్-ఆదిలాబాద్, బి. రాజు-కరీంనగర్, విజయ భామ-వరంగల్, సరిరాం-ఖమ్మం, టి. జోస్న-నిజామాబాద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు (మెకానికల్) మాధవరావు-వరంగల్, శంకర్ నాయక్-నిజామాబాద్, ప్రవీణ్ కుమార్-ఆదిలాబాద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి-కరీంనగర్, భానుకిరణ్-వరంగల్, ప్రణీత్-ఆదిలాబాద్, సరస్వతి-నిజామాబాద్, పవిత్ర-ఖమ్మం, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్వన్న కుమారి, అన్ని రీజియన్లకు చెందిన అకౌంట్స్ ఆఫీసర్లు జి. మనోహర్ రెడ్డి-కరీంనగర్, రవీందర్-వరంగల్, పరమాత్మ-నిజామాబాద్, శంకరయ్య-ఆదిలాబాద్, బాలస్వామి-ఖమ్మం, కె. యుగంధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి, డిపో మేనేజర్లు వి. మల్లయ్య-కరీంనగర్-2 డిపో, ఎన్. సాయన్న-నిజామాబాద్-2 డిపో, జ్యోత్స్న- వరంగల్-2 డిపో పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు జి.కె ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని, దానిద్వారా సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లకు పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని, వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరి స్తుందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సముచితంగా తెలుసుకోవాలని వారు చెప్పారు. ఇందులోని విషయాలు కేవలం ఇప్పటికే కాకుండా రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం మరియు వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించుకోవాలని మరియు వివిధ సంస్థల వారు నిర్వహించేటు వంటి పలు ప్రతిభా పరీక్షలలో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు.ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీ కి చెందిన పోటీ పరీక్షల సంస్థ అయిన గ్లోబల్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి పాఠశాల స్థాయి జి.కె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు ఎ. మయాంక్ రెడ్డి, 4వ తరగతి, ఎ. మాన్యశ్రీ పటేల్, 5వ తరగతి, ఎ. అక్షిత నాయక్, 6వ తరగతి, కె. భువనశ్రీ, 6వ తరగతి, యం. శివెన్ రెడ్డి, 7వ తరగతి, కె. సాయి వర్షిత్, 7వ తరగతి, యన్. కృష్ణ ప్రతీక్, 9వ తరగతి, జి. హెమంత్ జాదవ్, 9వ తరగతి, కె. విశ్వక్సేన్, 9వ తరగతి, కాంస్య పతకాలు మరియు ప్రశంసాపత్రాలు సాధించారని, యస్.పి. కృష్ణచైతన్య, 7వ తరగతి, రజత పతకం, ప్రశంసాపత్రాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటినందుకు, పతకాలను కైవసం చేసుకునందకు పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో నిర్వహించబోయే వివిధ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సేవలు భేష్

**- అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగానికి తోడ్పడుతున్న మహిళా ఉద్యోగుల సేవలు భేష్ అని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేరుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ మహిళా ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోనే మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ మండలంలోని చెంజర్లలో గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సన్ రైజ్ ఆసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి సుమారు 150 మందికి బీపీ, మధుమేహం, గుండె సంబంధిత, సాధారణ పరీక్షలుతో పాటు ఈసీజీ, 2డి ఈకో, నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సురేశ్, కిరణ్, జ్యోతి, మార్కెటింగ్ మేనేజర్ మీసా శ్రీనివాస్, మాజీ సర్పంచులు బోల్ల మురళీధర్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ జాబితాను సవరించాలని ప్రజావాణిలో వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**



14వ డివిజన్లో బూత్ నెం. 266, 267,341, 342, 343లో గల ఓటర్ జాబితాలో ఇతర ప్రాంతానికి చెందిన వాళ్ళు, కిరాయి ఉండి ఖాళీ చేసిన వాళ్ళ, మరణించిన వాళ్ళ, వివాహము చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వాళ్ళను ఇంటి, ఇంటికి వెళ్లి గుర్తించడం జరిగింది. అట్టి వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ ప్రజావాణిలో కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు.

# స్కాలర్ షిప్‌ల అందజేత

**సూర్య, వీణవంక**



చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని, వీణవంక గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువు ఆర్థిక భారం కావద్దనే వీణవంక గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, విద్య ద్వారా పొందిన విజ్ఞానం ప్రపంచ స్థాయికి వెళ్తాడని నమ్మిన వ్యక్తి యూప్ టీవి పాడి ఉదయ్ నందన్ రెడ్డి. అలాంటి వ్యక్తి తను పుట్టిన వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబంలో తల్లి లేదా తండ్రి చనిపోయి ఆర్థిక భారంతో బాధపడుతున్న కుటుంబంలోని నిరుపేద విద్యార్థుల కుటుంబాలకి మంచి నాణ్యమైన విద్యా అందించాలని మంచి ఉద్దేశంతో 220 అనాథ, నిరుపేద విద్యార్థులకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి నెలకి రూ.1000 చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్ షిప్‌లను తన సిబ్బంది ద్వారా మొత్తం 4,40,000 రూపాయలను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణి చేయించారు. విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వారి ట్యూషన్ ఫీజు, బుక్స్, పెన్నులు ఇతర స్టడీ మెటీరియల్ కోసం వీణవంక, చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులకి అందించాలని గొప్ప లక్ష్యంతో ప్రతి నెల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ షిప్ విభాగం వీణవంక మండల్ బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి - ఈజీఎస్ పనులు, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలి.**

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారు లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 226 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 34 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డీఓ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలను తప్పనిసరిగా చెల్లించాలని ఆయా శాఖల



అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యం చేరుకోకుంటే ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల విషయంలో ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల నుంచి నెలాఖరులోగా చెల్లించాలని ఆదేశించారు.

**ఈజీఎస్ పనులు, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలి..**

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఈజీఎస్ పనులు , ఎస్డీఎఫ్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ప్రహరీ పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు.ఎస్డీఎఫ్ పనుల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్ బీ,పంచాయతీ రాజ్, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేందుకు టోకెన్ నెంబర్ జనరేట్ చేయాలన్నారు. గ్రౌండిం గ్ అయిన వాటికి ప్రోగ్రెస్ రిపోర్ట్, ప్రోగ్రెస్ అయిన వాటికి ఎంబీ రికార్డులు అవుతుం డాలన్నారు. మండలాల్లో ఎంపీడీవోలు, మునిసి పాలిటీల్లో కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ.. పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేసుకోవాలన్నారు.

**వ్యవసాయతేర భూములను గుర్తించాలి..**

నిర్దేశించిన గడువులోగా జిల్లాలో వ్యవసాయతేర భూములను గుర్తించాలని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి..**

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడారు. గ్రౌండింగ్ పనులు, సూపర్ చెక్, గ్రామాల్లో మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్, లాగిన్ లో ఉన్నవి క్లియర్ చేయాలని సూచించారు. ఇళ్లవివరాలను నివేదిక రూపంలో అందించాలని సూచించారు.

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎల్ఆర్ఎస్ కోసం మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ రుసుం చెల్లిస్తే 25% రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో లేఔట్ డెవలపర్లు, రియల్టర్లు, డాక్యుమెంట్ రైటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం పై తెలంగాణ ప్రభుత్వం గత నెలలో సవరణ జీఓ 28 తీసుకుని వచ్చిందని, ఎల్ఆర్ఎస్ కోసం పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పేస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రిబెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 16 వేల స్థలాల క్రమబద్ధీకరణ కోసం సంబంధిత ఓనర్లకు ఫీజు వివరాలు తెలియ జేశామని, ఇప్పటి వరకు 400 మంది మాత్రమే స్పందించడం జరిగిందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో 200 చదరపు



గజాల స్థలం క్రమ బద్ధీకరణ ప్రస్తుతం చేసుకుంటే చెల్లించాల్సిన ఫీజులో దాదాపు రెండు లక్షల వరకు ఆధా చేయవచ్చని, అదే 500 చదరపు గజాల స్థలంలో 3 నుంచి 4 లక్షల వరకు అవుతుందని తెలిపారు. ఈ అంశాలను లేఔట్ డెవలపర్లు, రియల్టర్లకు స్పష్టంగా వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించిన తర్వాత 24 గంటలలో క్రమబద్ధీకరణ మంజూరు పత్రాలు జారీ చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిం దని, గతంలో దరఖాస్తు చేసుకొనేవారు ప్రస్తుతం లేఔట్ దరఖాస్తు చేసుకొవచ్చని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో 6 వేల 800 మందితో నూతనంగా దరఖాస్తు చేయించి క్షేత్రస్థాయి పరిశీలనకు పంపామని అన్నారు.జిల్లాలో క్రమబద్దీకరణ పూర్తి కాని ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగకుండా సబ్ రిజిస్టర్ లతో లింక్ చేశామని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని అన్నారు .ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ -మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3, ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్



5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డిసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డి పేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు ఒక రూము కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బి.సరిత తమ గ్రామం ఆర్.ఎఫ్.సి.ఎల్ ముప్పు గ్రామమని, సింగరేణి ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ పక్కనే ఉంటుందని, తాను డిగ్రీ బిఎస్సి, పిజిడిసిఏ చేశానని, తనకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారిక రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన బొంకూరి ప్రవీణ్ తమ కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందని, మురుగునీరు రాకుండా చేసి ఈగల నుండి దోమల నుండి దుర్గంధం నుండి విముక్తి కలిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులలో పరిహారం పంపిణీ

**- 46 మందికి 36,87,500 రూపాయలు బ్యాంక్ ఖాతాల్లో జమ**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

# కొండగట్టులో కోడి పిల్ల వింత జననం

**- రెండు తలలతో కోడి పిల్ల జననం...**

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గ్రామానికి చెందిన సిక్కుల శారద ఇంట్లో సోమవారం రెండు తలలతో కోడి పిల్ల జన్మించింది.. సాదుకున్న కోడికి 21 రోజుల క్రితం గుడ్లను పొదుగు వేశారు.. కాగా సోమవారం తల్లి కోడి పిల్లలకు జన్మనివ్వగా అందులో జన్మించిన ఒక కోడి పిల్లకు రెండు తలలతో వింతగా జన్మనిచ్చింది.

# కొండగట్టు అంజన్నను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గుండి హర హరినాథ్ చెక్కిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి - 55 లక్షల ఎకరాలలో రికార్డు స్థాయిలో వరి పంట సాగు
- చుక్క నీరు వృధా కాకుండా సమర్ధవంతంగా నీటి నిర్వహణ జరగాలి
- యాసంగి సాగు నీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిలతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఎండిపోవడం తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. సాగు నీరు సరఫరా కాల్వల ద్వారా చేరని ప్రాంతాల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాజకీయ దురు ద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన వాటిపై కలెక్టర్‌లు వెంటనే స్పందించి ఐ & పిఆర్ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షల బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. సాగర్ కేనాల్‌లో నిర్వహణ సరిగ్గా లేకపోవడం షటర్ల వద్ద కొన్ని మరమ్మత్తు వల్ల చివరి ఆయకట్టుకు నీరు చేరుకోవడం లేదని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువలో విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని, 3 నియోజకవర్గాల మేర గోదావరి నీళ్లు 1500 క్యూసెక్కుల సీతారామ ద్వారా తీసుకొని వచ్చామని తెలిపారు. కాల్వల పై మోటర్లు పెట్టి నీటి దుర్వినియోగం అవుతుందని అక్కడ రాత్రి సమయాల్లో విద్యుత్ బంద్ చేయాలని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఎక్కడికక్కడ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్‌లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. 7 జిల్లాలో 44 వేల ఎకరాలలో కొంత ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీల విడుదల చేశామని తెలిపారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.





## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాద్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. చొప్పదండి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకుగానూ ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కుంగ్ ఫూ, కరాటేలో భగవతి, ఆర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెద్దపల్లిలో అంతర్జాతీయ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్–2025 పోటలలో పలు రాష్ట్రాల విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొనగా భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలల విద్యార్థులు 16 మంది పాల్గొని విజేతలుగా నిలిచారు. అందులో 13 మంది బంగారు పతకాలు మరియు ముగ్గురు రజత పతకాలను గెల్చుకుని విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఛైర్మన్ బి. రమణ రావు అభినందనలు తెలియచేసి పతకాలను ప్రధానం చేశారు. వారిని విజేతలుగా నిలిపిన భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలల కరాటే మాస్టర్ మహేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఆత్మరక్షణకు కరాటే, కుంగ్ ఫూ ఎంతో అవసరమని తెలియచేశారు.

## మహిళ లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

**సూర్య కొత్తపల్లి**

కొత్తపెల్లి మండలంలో పలు గ్రామాలలో,పట్టణంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ మహిళా లోకానికి ఆదర్శం మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణరెడ్డి, వారి కుమారుడు (ఎస్పీజివో) ప్రధానమంత్రి సురక్ష అధికారి జున్నూతుల రాఘవరెడ్డి మామిడాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వీణవంక మండల విద్యాధికారి శోభారాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ నారాయణరెడ్డి, పిఎంఎస్పిజి ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవ రెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు టీవీలకు, సెల్ ఫోన్ లకు ఆకర్షితులు కాకుండా మంచి చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ముఖ్య సలహాదారుడు అంకతి వేణు, ఉపాధ్యాయులు మహేశ్వర శర్మ, సంగీత, వేణుగోపాల్, వనజ, శ్యామల, సరోజన, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధునాతనంగా టెస్టింగ్ పరికరాల ప్రారంభం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లు టెస్టింగ్ చేయుటకు అధునాతనంగా టెస్టింగ్ పరికరాలను సోమవారం రోజున డిపార్ట్మెంట్ ఎస్ పి ఎం సెంటర్లో ప్రారంభించుకోవడం జరిగింది. పవర్ అనలైజర్,హెవి టెస్టింగ్ కిట్,టర్న్స్ రేషియో టెస్టింగ్ కిట్‌లను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిఇ కాళిదాస్, కరీంనగర్ ఆపరేషన్ డిఇ. రాజం, ఏడీఈలు, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండిలో జన ఔషధి కేంద్రం ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.చొప్పదండి పాక్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జన ఔషధి కేంద్రాన్ని అధ్యక్షులు వెల్మ మల్లా రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ జన ఔషధి కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో ప్రప్రథమంగా సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన తొలి జన ఔషధి కేంద్రంగా ఇది నిలిచిందని పేర్కొన్నారు. ఇక్కడ అన్ని రకాల మందులు 70% వరకు తక్కువ ధరకే లభిస్తాయని తెలిపారు. ఈ జన ఔషధి కేంద్రం చొప్పదండి మండల ప్రజలతో పాటు ఇతర గ్రామాల వారికి కూడా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ కేంద్రాన్ని నిర్వహించడానికి అనుభవజ్ఞులైన బి.ఫార్మసీ చదివిన వ్యక్తిని నియమించామని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డిని ప్యాక్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, రెవెల్లి బాలయ్య, కళ్లెం లక్ష్మా రెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళారపు మల్లారెడ్డి, లంబు రాజి రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, సత్తు నర్సయ్య, బండారి కొమురయ్య, దుర్గం పద్మ, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, ఆర్నకొండ ప్యాక్స్ చైర్మన్ మినుపాల తిరుపతి రావు, మాజీ పాక్స్ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణం లోని జమ్మికుంట రోడ్డు లో జ్యోతి రావు పూలే జయంతి కమిటి ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడుస్తూ తాను మొదట విద్య నేర్చుకుని తర్వాత భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మారిందన్నారు. పేద ప్రజలకు పాఠశాలలు స్థాపించి చదువు నేర్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, జ్యోతిరావు పూలే జయంతి కమిటి చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, రఘు చారి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందే రాధిక, కొలిపాక శ్రీనివాస్, మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్, గుడిపాటి జైపాల్ రెడ్డి, యేముల పుష్పలత, సొల్లు సునీత, పుల్ల రాధ, గోస్కుల నాగమణి, మల్లీశ్వరి, తాళ్లపల్లి శ్రీనివాస్, సొల్లు బాబు, కొలిపాక సమ్మయ్య, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే జలీల్, గోస్కుల మధు, రియాజ్, మొలుగు ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, మార్త రవీందర్, ఇల్లందుల సమ్మయ్య, ఎర్ర శ్రీధర్, బొరగాల సారయ్య, పసుల స్వామి, మిడిదొడ్డి రాజు పాల్గొన్నారు.

# ప్రణాళికాయుత ప్రిపరేషన్‌తో పది జిపిఏ మీ సొంతం

## - పదవ తరగతి విద్యార్థుల కోసం సూర్య ప్రత్యేక కథనం

పది సంవత్సరాల పాటు విద్యభ్యాసం అనంతరం మొదటిసారి బోర్డ్ ఎగ్జామ్స్ రాయబోయే విద్యార్థులలో భయం,ఆందోళన,ఒత్తిడి పరిపాటియే.కావున విద్యార్థుల్లో ప్రేరణ నింపి,ఆత్మవిశ్వాసాన్ని పెంచి,వారిలోని భయాన్ని, ఆందోళనలను తొలగించి, ఒత్తిడిని అధిగమించేలా చేసి,ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారం చదువు సజావుగా సాగుటకు సమాయత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.విద్యార్థులు ముందస్తుగా నిర్ధారించుకొని నిర్దేశించుకున్న లక్ష్యాలను,నిర్ధారిత ప్రణాళిక ప్రకారం చదివితే పదిలో పది జీపీఏ పదిలంగా సొంతం చేసుకోవచ్చు.

### నిర్దిష్ట ప్రణాళిక రూపకల్పన - అమలు

ఎక్కడికి వెళుతున్నామో,ఎలా వెళుతున్నామో,ఎందుకు వెళుతున్నామో తెలియకుండా చేసే ప్రయాణం ఎన్ని రోడ్లు తిప్పిన గమ్యాన్ని చేర్చలేదో,ఒక నిర్దిష్ట లక్ష్యం గాని,నిర్ధారిత ప్రణాళిక గాని లేని చదువు సైతం,పదిలో పది జీపీఏ సాధించాలనుకునే విద్యార్థులకు అందని ద్రాక్ష లాగే మిగిలిపోతుంది.ప్రాపర్ ప్లాన్ అండ్ ప్రాపర్ ప్రిపరేషన్ మేక్స్ ఫ్రూట్ ఫుల్ ఎవ్రీథింగ్ అన్న చందం గా...విద్యార్థులు అకాడమిక్ ఇయర్ ఆరంభంలోనే నిర్దిష్ట ప్రణాళికను తయారు చేసుకోవాలి.కాటిన్యత ఆధారంగా సమయాన్ని వివిధ సబ్జెక్టుల మధ్య విభజించుకోవాలి. సులభంగా అర్థమయ్యే సబ్జెక్ట్ ప్రిపరేషన్ కు తక్కువ సమయాన్ని,కాటిణ్యత ఉన్న సబ్జెక్ట్ ప్రిపరేషన్ కు ఎక్కువ సమయాన్ని ప్రణాళికలో పొందుపరచుకోవాలి.పాఠశాల అనంతరం సాయంత్రం ఇంటి వద్ద సులభ అంశాలను, తెల్లవారుజామున కఠిన పాఠ్యాంశాలను చదవడం లాబదాయకం.

### రీడింగ్ విత్ అండర్ స్టాండ్డింగ్

పాఠ్యాంశాలను అర్థంతో సంబంధం లేకుండా బట్టి విధానంలో చదవడం వల్ల కొద్ది రోజులకే మర్చిపోవడమే కాకుండా, ఎక్కువసార్లు చదవాల్సి రావడంతో సమయం ఎక్కువ తీసుకుంటుంది.చదివే క్రమంలో అర్థవంతంగా, అవగాహన చేసుకుంటూ చదివినట్లయితే లాంగ్ పీరియడ్ గుర్తుండడంతో పాటు సమయం ఆదా అవుతుంది.పాఠ్య పుస్తకం చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను అండర్లైన్ చేయాలి.రెండవ పర్యాయం చదివే టప్పుడు అండర్లైన్ చేసిన ముఖ్య విషయాలనే మళ్లీ చదవడం ద్వారా సమయం వృధా కాకుండా ఉంటుంది.సౌ బార్ బక్నా - ఏక్ బార్ సిక్నా అన్న చందంగా చదివే క్రమంలో సంక్లిష్ట విషయాలను, పదాలను,ఫార్ములాలను నోట్ బుక్ లో ఒకటికి రెండు పర్యాయాలు రాస్తూ ప్రాక్టీస్ చేయాలి.చదివిన అంశాలపై వచ్చిన సందేహాలను రోజువారిగా ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలి.అర్థవంతమైన సమాచారానికకై స్టడీ మెటీరియల్స్ రెఫర్ చేయాలి.నిర్దిష్ట పాఠ్యాంశం నుండి గత బోర్డ్ ఎగ్జామ్స్ లో ఇచ్చిన ప్రశ్న సరళిని అవగాహన చేసుకుని, వ్యూహాత్మకంగా ప్రిపరేషన్ అవ్వాలి.

### రీ రీడింగ్ (మరలా చదవడం)

మొదటిసారి చదివిన పాఠ్యాంశాలు మూడు వారాల పాటు,అదే పాఠ్యాంశం రెండవ సారి చదివితే మూడు నెలల వరకు,మూడవ సారి చదివితే సంవత్సరాంతం ఆపైన గుర్తుంటాయని సైకాలజీ చెబుతుంది.కావున మొదటి సారి చదివిన పాఠ్యాంశాలను నెలరోజుల వ్యవధిలో రెండవ పర్యాయం,మూడు నెలల వ్యవధిలో మూడవ పర్యాయం చదవాలి. చివరగా ఎగ్జామ్స్ కి వెళ్లేముందు మరొక పర్యాయం చదివితే సరిపోతుంది.

### రిమెంబర్ (గుర్తుంచుకోవడం)

అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యాంశాలను ఒకే మూస విధానంలో గుర్తుంచుకోవడం కష్టం. అందువల్ల ఒక్కో సబ్జెక్టుకు సంబంధించిన పాఠ్యాంశాలను ఒక్కో తగు రూపంలో అనగా పటాలు - ఫార్ములా రూపంలో, చిత్రాలు - చార్ట్ ల రూపంలో,కథలు - కోడ్ ల రూపంలో,గ్రాఫ్ - ఫ్లాష్ కార్డ్స్ వంటి వివిధ రూపాలలో గుర్తుంచుకోవాలి.తద్వారా మెదడులో గుర్తుంచుకున్న పటం,చిత్రం,గ్రాఫ్ లను మనసులో లేదా కళ్ళముందు సాక్షాత్కరింప చేసుకోవడం ద్వారా నిర్దిష్ట ప్రశ్నకు సంబంధించిన సమాధానాన్ని సులభంగా పూరించవచ్చు.



### (రివ్యూ ) (పునఃశ్చరణ)

చదివిన పాఠ్యాంశంలోని కొన్ని అంశాలను మర్చిపోవడం సహజం.అలా మర్చిపోయిన పదాలు,వాక్యాలను, ఫార్ములాలను,చిత్రాలను గీయడం,పటాలలో గుర్తించడం పదేపదే ప్రాక్టీస్ చేయడం ద్వారా జవాబులను సంగ్రహణాత్మకంగా అర్థవంతంగా పూరించవచ్చు.మధ్యలో పదాలు లేదా వాక్యాలు రాయడం మర్చిపోతే జవాబు యొక్క పూర్తి అర్థం మారిపోయే ప్రమాదముంది.తద్వారా తక్కువ స్కోరు అవార్డు చేయబడి జిపిఏ తగ్గే వీలుంది.

### రిసైట్ (పునరావృతం)

మెదడులో ముద్రితమైన గతంలో చదివిన పాఠ్యాంశాలను తిరిగి గుర్తుకు తెచ్చుకునే ప్రక్రియనే రికాల్.దీనివల్ల నిర్దిష్ట పాఠ్యాంశాలపై మెదడులో ఇదివరకే ముద్రితమైన విషయ జ్ఞానం బలమైన పునర్నిర్మాణం జరిగి శాశ్వతంగా గుర్తుండిపోతుంది. అందువల్ల విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన అంశాలను,ఉదయం మరియు సాయంత్రం ఇంటి వద్ద చదివిన అంశాలను రాత్రి నిద్రించే ముందు మరియు ఉదయం లేవగానే మనసులోనే నెమరు వేసుకోవాలి.తద్వారా త్వరితగతిన మరో మారు అధ్యయనం జరిగి విషయజ్ఞానం మనసులో ముద్రించబడి సుదీర్ఘకాలం గుర్తుంటుంది.

### లెజిబుల్ రైటింగ్

ఆన్సర్ షీట్‌లో జవాబులను గుండ్రని స్పష్టమైన చేతిరాతతో పదాల మధ్య సమ పొందికతో,అక్షరాలను పెద్ద సైజులో రాయాలి.జవాబు రెండు లేదా మూడు పేజీలు రాయాల్సి వస్తే సాధ్యమైనవన్నీ పేరాగ్రాఫ్ లుగా విభజించుకోవాలి. జవాబులలో నిర్దిష్టమైన హెడ్డింగ్స్,సబ్ హెడ్డింగ్స్ ని బోల్డ్ లెటర్స్ లో రాయాలి.ముఖ్యమైన పదజాలం కింద అండర్లైన్ చేయాలి.

### స్ట్రెస్ మేనేజ్మెంట్

పది విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున పాఠశాలలో వరుస క్లాసులతో,ఇంటి వద్ద ఉదయం సాయంత్రం స్టడీస్ తో ఒత్తిడి కి గురవడం సహజం.ఇంట్లో యోగ,ధ్యానం లేదా తేలికపాటి వ్యాయామాలు చేయాలి.స్టడీస్ ఎక్కువ సమయం కొనసాగితే మధ్య మధ్యలో క్రమం తప్పక విరామాలు తీసుకోవాలి.రాత్రి తగినంత నిద్ర పోవాలి.స్టడీ సమయంలో ఎనర్జీ బర్నింగ్ ఎక్కువగా ఉంటుంది. కావున ఆరోగ్యకరమైన భోజనంతోపాటు,స్టడీ విరామ సమయంలో తగిన మోతాదులో మంచినీరు మరియు స్నాక్స్ తీసుకోవాలి.

### ఎక్స్ట్రా స్టడీ మేక్స్ ఎక్స్ట్రాడినరీ



ఎక్స్ట్రా మరియు ఎక్స్ట్రాడినరీ మధ్యలో మధ్య తేడా ఎక్స్ట్రా మాత్రమే.ఎక్స్ట్రా స్టడీ చేస్తే ఎక్స్ట్రాడినరీ విద్యార్థిగా నిలుస్తాడనడంలో అతిశయోక్తి లేదు.పాఠశాల పని రోజులలో అందరూ చదవడం సహజమే.కానీ నెలలో వచ్చే సెలవులు మరియు పండుగ సెలవులను ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారే ఎక్స్ట్రాడినరీ జిపిఏ సాధిస్తారనడంలో సందేహం లేదు.పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ రాయబోతున్న విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్.

**- ముల్కల కుమార్**
**8919422721**

---

# గ్రూప్ గేమ్ లతో ఐకమత్యం ఏర్పడుతుంది

## -ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రూప్ గేమ్ లతో ఐకమత్యం ఏర్పడుతుందని, ముఖ్యంగా నాయకత్వ లక్షణాలు వస్తాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగం పడుతుందని సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ ప్రతి ఏటా పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. సింగరేణి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. గత ఐదు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిలిచింది. సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ కు చెందిన వాగ్దేవి (అటానమస్) కళాశాలను మంథని జట్టు ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి (అటానమస్) కళాశాల జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లకు 105 పరుగులు చేసింది. మహ్మద్ మామూన్ 35 పరుగులు చేయగా అరవింద్ 3, సత్యతేజ్ 2 వికెట్లు తీశారు. అనంతరం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల జట్టు 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. సత్య తేజ్ 36, అరవింద్ 23 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచారు. ఆల్ రౌండ్ ప్రతిభ కనబర్చిన అరవింద్ కు మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ దక్కింది. మొదటి సెమీఫైనల్ లో వాగ్దేవి (అటానమస్) కళాశాల వాగ్దేవి (జేఎన్టీయూ) జట్టును 6 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి (అటానమస్) 126/7 పరుగులు చేయగా రోమో 33, వినయ్ 27 పరుగులు చేశారు. కళ్యాణ్ 4 వికెట్లు తీశాడు. అనంతరం వాగ్దేవి (జేఎన్టీయూ) కళాశాల 120/7 పరుగులే చేసి ఓటమి పాలయింది. రాహుల్ 36 పరుగులు చేయగా సోను రాజు 3, కనకం తరుణ్ 2 వికెట్లు తీశారు. సోను రాజ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా



ఎంపికయ్యాడు. రెండవ సెమీఫైనల్ మంథని జట్టు 8 వికెట్ల తేడాతో సునాయసంగా గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన జెఎన్టియు జగిత్యాల 115 పరుగులు చేసింది. గణేష్ 3, వేణుయాదవ్ 3, సత్యతేజ 2 వికెట్లు తీశారు. మంథని జట్టు కేవలం రెండు వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. కార్తికేయ 38 నాటౌట్, అరవింద్ 35 పరుగులు చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా గణేష్ ఎంపికయ్యాడు. ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, అడ్రియాల ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్, కళాశాల పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, పిడి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

---

# ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు

## - గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఏ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో మంచి వేతనాలు ఉంటాయని గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ అన్నారు. మందమర్రి ఏరియా కేకే-5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే-5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్న ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు . కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజరు సంబంధించి సర్క్యులర్ వచ్చిందని తెలిపారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతి నెల 16 మస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైహాజరు కార్మికులకు ప్రతి నెల కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరు అయి మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీంతో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన, ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారిని రవళి, ఆఫీస్ సూపరింటెండెంట్ బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -ఎఫ్ఎల్ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ రవి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలుగు, ఆంగ్లం, గణితాంశాల్లో వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎఫ్ఎల్ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎన్. రవి అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 1 నుంచి 5వ తరగతుల పిల్లల ప్రతిభ అంశాలను పరీక్షించారు. పిల్లల చేత తెలుగు, ఆంగ్లం,



పాఠ్యపుస్తకాలను చదివించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమక్షా సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడిన పిల్లలకు ఉపాధ్యాయుడే దగ్గరుండి కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు చక్కగా చదువుతున్నారని, ఇంకా 100 శాతం సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 3వ తరగతి తెలుగు ఆదర్శ పాఠ్య బోధన (మోడల్ లెసన్) చేశారు. అనంతరం శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత పాఠశాల రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. పిల్లల సాధనా పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.





# ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సూర్య ఎండపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న హామీలు అమలు చేయకపోగా రైతులను ఇష్ట రీతిగా అవమానాలు గురి చేస్తున్నారని ఎండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.మండల బిజెపి అధ్యక్షుడు రావు హనుమంతరావు మాట్లాడుతూ .




కరెంటు కోతలు, సకాలంలో పంట పొలాలకు నీరు అందించకపోవడం, వరి సన్న ధాన్యానికి 500 బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవడం కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అని అన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 500 బోనస్ చెల్లించాలని లేదంటే రైతుల కోసం ప్రశ్నించడానికి దేనికైనా సిద్ధమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కొమ్ము రాంబాబు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల, రామాజీ పేట గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను జగిత్యాల జెడ్పి మాజీ ఛైర్మన్ దావ వసంత సురేష్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆయా కుటుంవాల సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరితో పాటు బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్,మండల,పట్టణ కో- ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎలుగందుల ఉదయశ్రీ, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మాజీ వైస్ ఛైర్మన్ కొల్లూరి వేణు, ఇటిక్యాల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కదర్ల చంద్రశేఖర్,నాయకులు రమపతిరావు,రుక్కు, రఘునాథ్,సోమన్న,నరేష్,శేఖర్, భూక్య లక్ష్మీ ,తమ్మెట గంగు,గంగాధర్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా స్పెషల్ శానిటేషన్ పనులు

**సూర్య పాలకుర్తి.**



స్పెషల్ సానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం పారిశుద్ధ్య పనులు జోరుగా సాగాయి. ఇందులో భాగంగా అన్ని పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు పనులను పర్యవేక్షించారు. ప్లాస్టిక్ తొలగింపు తో పాటు పిచ్చి మొక్కల తొలగింపు రోడ్ల పైన ఉన్న చెత్త తొలగింపు డ్రైనేజీ కాలువల శుభ్రం వంటి పనులను చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాటర్ ట్యాంకుల క్లీనింగ్ వంటి పనులను కూడా చేపట్టనున్నారు. బసంత్ నగర్ లో పంచాయతీ కార్యదర్శి గంగా లక్ష్మి కారోబార్ రమేష్ పనులను నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి సుదర్శన్ పనులను సమీక్షించారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం దరఖాస్తుల ఆహ్వానం

## -35% రాయితీతో రుణం మంజూరు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఏ. కీర్తి కాంత్ తెలిపారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (PMFME) స్కీం లో భాగంగా 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మార్చి 12 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతి, స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత, సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లులు, వాటికి సంబందించిన సార్ట్ టెక్స్, FRK మెషీనరికి సంబందించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఆసక్తి గలవారు తమ దరఖాస్తును పూర్తి వివరాల తో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ యొక్క సంబందించిన వివరాలతో జిల్లా డి.ఆర్.పి. మియాపురం రామకృష్ణ గారిని సంప్రదించవలసిందిగా లేదా 6305345388 నెంబర్ కు సంప్రదించవచ్చును, తమ దరఖాస్తును జిల్లా పరిశ్రమల కేంద్రం, రూమ్ నెం. 231, సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో సమర్పించవలసిందిగా తెలిపారు

# ట్రాఫిక్ కానిస్టేబుల్ ఔదార్యం

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ విధులు నిర్వహిస్తునాడు. సోమవారం రాజీవ్ రహదారి పై రద్దీగా వెళ్తున్న వాహనాలను చూసి రోడ్డు దాటేందుకు ఓ వృద్ధురాలు ఇబ్బంది పడుతున్న క్రమాన్ని గమనించిన అనిల్ వృద్ధురాలు ను తన వెంట పట్టుకుని రాజీవ్ రహదారి దాటించి ఔదార్యాన్ని చాటుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అనిల్ ను పలువురు అభిందించారు..

# ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండలం నిట్టూర్ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు లింగమల్ల శంకరయ్యపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. పాఠశాలలోని ఉపాద్యాయులే విధ్యార్థులు, గ్రామస్థులతో ఆందోళన చేయించి శంకరయ్యపై తప్పుడు పిర్యాదులు చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులపై కేసు నమోదయ్యిందని, వారిని అరెస్టు చేసి, సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కండె కరుణాకర్, ప్రశాంత్, చలిగంటి శ్రీనివాస్, కల్వల రాజేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిధిలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలు లో భాగంగా ఆయన గ్రామంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా మురికి కాలువలు వెంట వెంటనే శుభ్రం చేయాలని ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ వేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని సూచించారు. చేత బావులతో పాటు నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. ముఖ్యంగా తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రబలించవని అన్నారు. ఆయన వెంట డిపిఓ కొమ్మెర సతీష్, గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ అయ్యేది ఎన్నడు ?

**సూర్య పాలకుర్తి.**

గత ప్రభుత్వంలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లు ఇప్పుడు చెప్పులురిగేలా అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. అప్పుడు ఏమో పట్టుబట్టి మీరు తప్ప ఇక గతి లేదు అంటూ బలవంతంగా ఒప్పించి మెప్పించి పనులు కట్టబెట్టిన అధికారులు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల టార్గెట్లకు అనుగుణంగా కాంట్రాక్టర్లు గ్రామాలలో ఎన్ఆర్జిఎస్, మన ఊరు మనబడి, డి ఎం ఎఫ్ టి, మండల పరిషత్తు పనులను చేపట్టారు. కాంట్రాక్టర్లు రోజు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన బిల్లులు క్లియర్ అయ్యే సూచనలు కనబడటం లేదు. సుమారు మూడు నాలుగు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు బకాయిలు ఉన్నట్టు సమాచారం. ఇంట్లోనీ బంగారం తాకట్టుపెట్టి కొందరు అప్పులు తీసుకొచ్చి కొందరు పనులు నిర్వహిస్తే గత సంవత్సరం నర నుండి బిల్లులు క్లియర్ కాకపోవడంతో సదర్ కాంట్రాక్టర్లు అంత ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎక్కడ గట్టిగా గొంతెత్తి అడుగుతే తమను టార్గెట్ చేస్తారో అనే భయాన్ని కూడా సదరు కాంట్రాక్టర్లు వ్యక్తం చేయడం గమనార్హం.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య ముత్తారం**



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ముత్తారం మండలం పారుపెల్లి గ్రామంలో సలాకుల సారయ్య పుత్రుడు అందీప్ సమతల రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, మాజీ సర్పంచులు వడ్నాల రాజు, రామస్వామి, కోట ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

**- మహిళా సాధికారత కోసం ఎన్నో పథకాలు - మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**




**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహిళలు చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని నందన గార్డెన్ లో ఉమెన్ డెవలప్మెంట్, చైల్డ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో మహిళల పురోగతి చర్యను వేగవంతం చేయడం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పోటీపడినప్పుడే చరిత్రను మార్చిన వారవుతారని తెలిపారు. మహిళలు కోటీశ్వరులుగా చేసే దిశగా కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని గుర్తు చేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ఎస్.ఎల్.ఎఫ్ శ్రీనిధి లోన్ ద్వార 3,00,000/- లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. 141 సంఘాలకు 19,58,50,000/- రూపాయల చెక్కును మహిళలకు అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళలకు, మెప్మా మహిళలకు జరిగినటువంటి ఆటల పోటీల గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, డి.ఆర్.డి.వొ కలందిని, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సంక్షేమ శాఖ అధికారులు, పెద్దపల్లి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, మున్సిపల్ ఏఈ సతీష్, వినయ్, అకౌంటెంట్ నాగవేణి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఏపీలో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్ఏపీ లో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై అన్ని విభాగాల అధికారులకు, క్లరికల్ సిబ్బందికి ఐటీ కార్పొరేట్ సీనియర్ ప్రోగ్రామర్ కె.శంకర్, ఎస్టీపిపి మేనేజ్మెంట్ ట్రైనీ సిస్టం తిరుమలు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాగిత రహిత, సమయా భావం కలగకుండా సంస్థకు సంబంధించిన అనుమతులు లావాదేవీలు పేపర్ వర్క్ లేకుండా శాప్ లోనే ముఖ్య అధికారుల సంతకాలు, కార్పొరేట్ స్థాయి అధికారులు అనుమతులను కంప్యూటర్ ద్వారానే అందించే ఫైల్ మూవ్మెంట్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటి వరకు సింగరేణి వ్యాప్తంగా ఉత్తర, ప్రత్యుత్తరాలు, సర్క్యులర్ లు, కాగితాల పైన జరుగుతూ ఉన్నాయి. ఇకపై అన్ని రకాల ఉత్తర, ప్రత్యుత్తరాలు ఎస్ఏపి ద్వారా మాత్రమే జరగడానికి ఫైల్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే ప్రోగ్రాం ను తయారు చేయడం జరిగింది. దీని వినియోగం వలన సమయం చాలా వరకు ఆదా అవడమే కాక కాగితం వాడకం పూర్తిగా తగ్గించు కోవచ్చు. అందుకే యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకొని అన్ని ఏరియాల సంబంధిత అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రక్రియ వల్ల సమాచారం మొత్తం ఆన్లైన్ లో ఎల్లప్పుటికి భద్రంగా ఉంటుంది కాబట్టి ఇక పై ఈ నూతన విధానాన్నే కొనసాగించాలని డిజిఎం(ఐటి ), పిఎం ఈఆర్పి హర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమములో మేనేజ్మెంట్ ట్రైనీ సిస్టం ఏం.అశ్వనీ, ఆర్జీ-2 ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, క్లరికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ శ్రీనివాసులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనర్గా ఏడాది కాలం పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఎం.శ్రీనివాసులు బదిలీపై వెళ్లడంతో సోమవారం కమీషనరేట్ పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ మేరకు ఇక్కడి పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీ పై వెళ్తున్న ఆయనకు సాయుధ పోలీసులు గౌరవ వందనాలు సమర్పించి, గజమాలలతో సత్కరించారు. అనంతరం పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఆయనను ఎక్కించి అధికారులు, సిబ్బంది అందరూ ఆహ్వానాన్ని పాడుతూ లాగుతూ గౌరవంగా సెండాఫ్ ఇచ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులు మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని తనకు ఎంతో తృప్తిని ఇచ్చాయని అన్నారు. 13 నెలలపాటు శాంతి భద్రతల పరిరక్షణకు తనకు సహకరిం చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశా రు. ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయం, ఒక టీమ్ లాగా అందరూ కలిసి కట్టుగా పని చేయడం బాగుందన్నారు.

### పంటను కాపాడుకోవడానికి ట్యాంకర్తో పొలానికి నీరు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామం లో భూగర్భ జలాలు రోజు రోజుకూ పడిపోవడంతో వరి పంట ఎండిపోకుండా కాపాడుకోవడానికి సోమవారం బైరి కిషన్ ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పోస్తున్నాడు. కిషన్ రెండు ఎకరాల్లో వరిపంట వేశాడు. రెండు బోర్లు ఉండగా ఒక బోరు ఎండిపోయింది. మరో బోరు నుంచి ధారగా నీరు వస్తోంది. భూగర్భ జలాలు అడుగంటడంతో రెండు ఎకరాలు వదిలిపెట్టి మరో రెండు ఎకరాలకు ట్యాంకర్ ద్వారా నీరు పెట్టి పంటను కాపాడుకుంటున్నాడు.

### మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని మల్లికా ర్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయ పురాతన ఆలయాన్ని తొలగించి దాతల సహకారంతో మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలు కల తిరుపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, బొల్లి కుమార్, బొల్లి దేవేంధర్, శీలం మీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మహాత్మ సావిత్రి భాయి పూలేకి ఘన నివాళి

**సూర్య సిరిసిల్ల టౌన్**




బిసి స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆద్వర్యంలో మహత్మా సావిత్రీ భాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల. వెంకట స్వామి,సిబ్బంది కోర్డినేటర్ హరీష్, సురేష్ కిరణ్మయి, దివ్య,మురళి,ప్రసాద్, అనిత,ఫ్యాకల్టీ రవి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. భారత మహిళా లోకానికి దిక్సూచి. బడుగు,బలహీన వర్గాల మహిళలకు చదువులు నేర్పించిన మొట్ట మొదటి మహిళా అధ్యాపకురాలు సమాజంలోని పెద పిల్లలే తన పిల్లలుగా భావించి అక్షర జ్ఞానంతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలికి జోహార్లు అర్పించారు.

### పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వైశాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వేముల వైశాలీని నియమిస్తూ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందించారు. ఇట్టి నియామక పత్రాన్ని జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని వైశాలికి అందించారు. తనకు అప్పగించిన బాధ్యతకు కేంద్రమంత్రి బండి సంజయ్,జిల్లా అధ్యక్షుడు గోపి,మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ లకు వైశాలి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు పండగ మాధవి, మచ్చ లక్ష్మి,చందుపట్ల స్రవంతి,భీమని శ్రీలత, అడ్డగట్ల లక్ష్మి,వేముల రజిత,గజ్జల అనిత,వేముల శ్రీలత,గుండెల్ని సంధ్య, మాదాసు రమ్య తదితరులు పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**సూర్య ముస్తాబాద్**



మండలంలోని గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ నిర్వహంచారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పరకాల అంజా గౌడ్,ఉపాధ్యక్షులు లింగంపల్లి దేవా గౌడ్, ఎల్లా గౌడ్,లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు,మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు,గౌడ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఏజీఎం కు జీఎం రెస్క్యూ అభినందన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా వర్క్ షాప్లో డీజీఎం (ఇ&ఎం)గా పని చేస్తున్న ఎర్రన్న ఏజీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా రెస్క్యూ జీఎం కె. శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

### జిల్లా ఎస్పీని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గీతే మహేష్ బాబా సాహెబ్ను సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ను సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంతి కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిసి పూల బొకే, మెమొంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు.